కంచిధర్మవరం, కోవ్వూర్, బెంగుళూర్, బెనారస్ పట్టుచీరలకు
మెహెర్ క్లాత్ షాప్
గుర్రం పేట — విజయవాడ-2

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 504 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 76

విజయవాడ, బుధవారం 15-6-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

కవిరాజ్ ఎన్ ఎన్. సేన్ వారి
* బృహంత్ కిసుమాకిరి రస *
కవిరాజ్ ఎన్ ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లాలాజీ చిత్తరంజన్ రోడ్, కలకత్తా-1

అధికోత్పత్తిని సాధించినప్పుడే ప్రభుత్వరంగం సంస్థలు సార్థకం

ప్రధానిహితవు: నిర్వహణలో పాలు దిద్దుకోవలనిశ్రీమతిగాంధిసూచన

ఢిల్లీలో ప్రభుత్వ, ప్రయివేటు పరిశ్రమల నిర్వహణాధికారుల సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 14:

ఉత్పత్తి అభివృద్ధికి ప్రధాన సాధనంగాను, నూతన సంపదను సృజింపజేసేదిగాను ప్రభుత్వ రంగం సమర్థంగా నిర్వహింపబడితేనేగాని ఔన్నత్యాన్ని పొందజాలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

ప్రభుత్వ రంగంపై రెండురోజుల సభకు శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభోత్సవంచేస్తూ మొత్తంపైది ప్రభుత్వ సంస్థల నిర్వహణ ఫలితాలు ప్రభుత్వం ఆశించిన దానికంటే తక్కువగా వున్నవన్నారు. కొన్ని సంస్థలు అద్భుత ఫలితాలు సాధించినవని, మరి కొన్ని చాల స్వల్ప ఫలితాలు సాధించినవని ఆమె అన్నారు. ఈ సభకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలోని ఉన్నత నిర్వహణాధికారులు హాజరైనారు.

ప్రభుత్వ రంగం సంస్థలను వాటి స్వరూపం దృష్ట్యా ఉత్పత్తిపైనవిగా చెప్పజాలమని, అవి సాధించే లాభాలు, చేసే సేవ, అభివృద్ధిపై తుది పరీక్ష ఆధారపడి వుంటుందని, ఈ పరీక్షలలో ప్రభుత్వ సంస్థలు విజయం పొందకపోతే, వాటికి అర్థం లేదని ప్రధాని పేర్కొన్నారు.

వ్యక్తిపై ఆధారపడడంలో ప్రభుత్వ సంస్థలు ఇతర సంస్థలకు ఆదర్శప్రాయం కావాలని ఆమె ఉద్బోధించారు.

ప్రాన్స్, స్వీడన్, ఇటలీవంటి దేశాలలో ప్రభుత్వ సంస్థలు సమర్థంగా నిర్వహింపబడుతున్న విషయాన్ని గురించి ఆమె ప్రస్తావిస్తూ, ఆ ఆదర్శాలనూ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భారత్‌లోని ప్రభుత్వ సంస్థలు తమ అభివృద్ధికి అవకాశాలను గురించి పరిశోధించడం అత్యావసరమని అన్నారు.

ఇటలీలో ప్రభుత్వరంగంచరిత్రమలు విస్తృతంగా కలవని, అక్కడ మంచి పోటీతో అవి పని చేస్తాయని, తరచుగా ప్రయివేటు పరిశ్రమలలో భాగస్వామ్యాన్ని కూడా అవేక్షిస్తాయని, స్వీడన్, ఫ్రాన్స్‌లు కూడా ప్రభుత్వ రంగంలో విజయవంతంగా పరిశ్రమలు నిర్వహిస్తున్నవని ఆమె తెలిపారు.

భారత్ ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు ఇతర దేశస్థులెవరికీ తీసిపోరని, వారు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు అవకాశం కలుగచేయటానికి ప్రభుత్వం శ్రద్ధగా కృషి చేస్తున్నదని ఆమె చెప్పారు.

భారత్‌లో ప్రభుత్వ రంగం తీవ్ర విమర్శకు గురి అవుతూనే వస్తున్నదని, వీటిలో కొన్ని విమర్శలు న్యాయమైనవని, మరి కొన్ని అక్రమమైనవని, కొన్ని విమర్శలు ప్రభుత్వరంగం ప్రధానోద్దేశ్యాన్నే వ్యతిరేకిస్తున్నవని ప్రధాని అన్నారు.

సాంఘిక ప్రయోజనానికి ఆర్థికప్రగతి కోసం వాణిజ్య సంస్థల రాబడులను వినియోగించడానికి ప్రభుత్వ రంగం అవసరమనీ ఆమె అన్నారు.

ప్రభుత్వ రంగం పరిశ్రమల నిర్వహణలో లోపాలకు కారణాలను గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి ఇలా అన్నారు: ఇబ్బందులలో చాలవరకు సంస్థ ఆవిర్భవించడానికి వుపయోగపడేవే. సంస్థ పరిమాణం, స్థల నిర్ణయం, ముడిసరుకు, సమీనా, పరికరాలు, సిబ్బంది, కాంట్రాక్టు విధానాలు, నూతన విజన్, మున్నగువాటి ప్రణాళిక రచనలో లోపంవల్ల నిర్వహణవ్యయం, జాప్యం విస్తృతమవుతాయి.

ప్రభుత్వ రంగం భవిష్యత్తులో మంచి అభివృద్ధి సాధించగలదన్న ఆశాభావాన్ని శ్రీమతి ఇందిరాగాంధి వ్యక్తంచేస్తూ, నేను ప్రభుత్వ రంగం పెద్దదైనా, ఇంకావిస్తరిస్తున్న కుటుంబంవంటిదని, వివిధ రంగాలలో దీని పెట్టుబడి కూడా చాలా అధికమని, ప్రభుత్వ రంగం సమర్థంగా నిర్వహింపబడితే ఇది విశేషంగా ఉత్పత్తిని పెంపొందించి, సరకును విడుదల చేయగల విశ్వాసం తనకు కలదని ఆమె అన్నారు.

హుస్సేన్‌సాగర్‌లో హౌస్ బోట్

ఆర్థికమంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14—హుస్సేన్‌సాగర్‌లో బేగంపేట వైపున ఒక హౌస్‌బోట్‌కు రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి విన్న సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు. మచారు లక్షల రూపాయల ఖర్చుతో, పదిహేనుగదుల స్థలంగా ప్రతిపాదించబడినబోట్ నగరపాలక సంఘం ఈహౌస్‌బోట్‌ను నిర్మించింది.

రాష్ట్ర సమాచార శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి కూడా ఉత్సవానికి హాజరైనారు.

విపరీతంగా వర్షం కురుస్తున్నప్పటికీ ఆర్థిక మంత్రి బోటులో మచారు గంటసేపుకాలం గడిపారు. నగరపాలక సంఘం అరడజనుబోట్లు ఏర్పాటుచేసి, అతి నమంజసమైన రుసుములకు వాటిని లభింపజేయాలని ఆయన సూచించారు.

12 గంటలకు 10 రూపాయలు రుసుము వసూలు చేయాలని, కార్పొరేషన్ ఉద్దేశిస్తున్నదని కమిషనర్ చెప్పారు.

నగర మేయర్ శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, నగర పాలక సంఘం సభ్యులు, వర్తకులు పారిశ్రామికవేత్తలు కూడా ఉత్సవానికి హాజరైనారు.

మాతుంగా రైలుప్రమాదం: ఇద్దరు అధికారుల సస్పెన్షన్

రైల్వేమంత్రి పాటిల్ ప్రకటన: మృతుల సంఖ్య 60 కి పెరుగుదల

బొంబాయి, జూన్ 14:

ఉత్తర బొంబాయిలో మాతుంగా సమీపాన నిన్న సంభవించిన రైలుప్రమాదాన్ని గురించి విచారణ జరిగేలోగా ఇద్దరు రైల్వే కిద్యోగస్థులను తాత్కాలికంగా తొలగించడం జరిగిందని రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ చెప్పారు.

ఉద్యోగానుంచి తొలగించబడినవారిపేర్లు: ఎస్. కె. నంత్ (కేబిన్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్), డి. బి. షెట్టిగర్ (ఎలక్ట్రికల్ సిగ్నల్ మెంటెనెన్సుటదువరే) అని శ్రీ పాటిల్ పత్రికా విలేకరులకు తెలిపారు.

బొంబాయి—కల్యాణి మధ్య నిత్యం 790 ప్రయాణికులబండ్లు తిరుగుతున్నాయనీ, భద్రతాచర్యలు ఎన్నితీసుకున్నా, రైళ్లు ఢీకొనడం విపరీతకరమని ఆయన అన్నారు.

శ్రీ పాటిల్ నిన్నరాత్రి ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. నిన్నటి రైలుప్రమాదంలో 18 మంది స్త్రీలనూ 60 మంది పురుషులూ మరణించారని, 25 మంది స్త్రీలనుగా 135 మంది గాయపడి నగరంలోని వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని శ్రీ పాటిల్ వివరించారు.

వ్యక్తిగా గాయాలు తగిలిన 68 మందికి ప్రథమచికిత్సనే పంపివేసినట్టు రైల్వే అధికారులు నిన్న వివరించారు.

మృతుల సంఖ్య 60

బొంబాయి, జూన్ 14: నిన్న మాతుంగ వద్ద రెండు ఎలక్ట్రిక్‌రైళ్ళు ఢీ కొన్న ఫలితంగా ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 60 దాకా పెరిగింది. క్షతగాత్రులు చికిత్సపొందుతున్న వేళ్ళేరు ఆసుపత్రులకు చూసివచ్చిన రైల్వే మంత్రి శ్రీ పాటిల్ పై విషయం విలేకరులకు చెప్పారు. 60 మంది క్షతులలో 42 మంది పురుషులు. క్షతగాత్రుల సంఖ్య 135మందిలని లెక్కబెట్టబడినది. వీరిలో స్త్రీలు 25 మంది. ఈ సందర్భంలో ఇద్దరు 3 వ తరగతి ఉద్యోగులను సస్పెండ్ చేశారని మంత్రి చెప్పారు.

పోలీసు కాల్పులలో ఒకని మృతి

కులం పటింపు ఫలితం

అర్గా, జూన్ 14: మధుర జిల్లాకు చెందిన బడెగావ్ గ్రామంలో నిన్న, హింసా చర్యలు పూనుకొన్న కొందరు గ్రామస్థులపై పోలీసులు కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడనీ మరొకరు గాయపడ్డారనీ, నే డిక్కడ వార్త అందింది.

అంతకు ముందు పోలీసుల బృందంపై గ్రామస్థులు అల్లరితోను, అదిరగ ఆయుధాలతోను దాడిచేయగా ఒక పోలీసు కాన్‌స్టేబిల్ గాయపడ్డాడు.

పోలీసులు 15 మందిని అరెస్టు చేశారు.

జాతవ్‌లనే పేరుకలిగిన కులానికి చెందిన వారి చెర్మి పూరేగింపును గ్రామంగుండా వెళ్ళనివ్వకుండా కొందరు గ్రామస్థుల నిరసన తెలపటంతో పోట్లాట ప్రారంభమైంది.

——o:o——

స్వతంత్రపార్టీ అభ్యర్థిగా దిషి కొండయ్య చౌదరి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14—కందుకూరుకు చెందిన మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ దిని కొండయ్య చౌదరిని స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా శాసన సభ విధానాలక వర్తమాన సమావేశాలకు నిర్ణయించారు. పార్టీ రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు సిఫార్సు చేసిన ఈ అభ్యర్థిని కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆమోదించింది.

శాసన పరిషత్తుకు అభ్యర్థులు

ఒక్కమార్పుతో అధికారపక్షం జాబితాకు ఆమోదం

శ్రీ భావయ్యచౌదరి స్థానే శ్రీ విలియమ్స్‌కు స్థానం: కాంగ్రెసు అధ్యక్షుని నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 14:

రాష్ట్ర ఎన్నికల సంఘంలో అధిక సంఖ్యాకులు శాసన మండలికి సూచించిన అభ్యర్థులలో ఒక్క శ్రీ చింతమనేని భావయ్యగారి పేరు తప్ప, మిగతా పేర్లను కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఆమోదించారని ఇవ్వాళ ఇక్కడికి అందిన వర్తమానంవల్ల తెలిసింది

శ్రీ భావయ్యచౌదరి స్థానే శ్రీ విలియమ్స్ పేరును కాంగ్రెసు అధ్యక్షులు సూచించారు. శ్రీ విలియమ్స్ కర్నూలు జిల్లా వాసి ప్రస్తుత సభ్యులు.

రాష్ట్ర ఎన్నికల సంఘంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి సూచించిన మిగతా పేర్లు ఇవి:—

శ్రీమతి అల్లూరి లక్ష్మీపూర్ణమ్మ (కీర్తి శేషులు శ్రీ సత్యనారాయణరాజు సతీమణి), శ్రీమతి వాణీరమణారావు, శ్రీయుతులు రమోత్తమరెడ్డి, ఇనిని లింగం, అప్పికట్ల బోసన్, షెంషీర్‌బేగ్.

ఢిల్లీలో నిన్నరాత్రి సమావేశమైన కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఈ అభ్యర్థులను నిర్ణయించే అధికారము కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజుకు ఇచ్చింది. ఆ అధికారంతో ఆయన ఇప్పుడీ నిర్ణయం చేశారు.

కాంగ్రెసు అధ్యక్షులు చేసిన ఈ నిర్ణయం తమవర్గానికి విజయం అని అధికారపక్షం వారు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు ఢిల్లీనుంచి వస్తున్నారు.

ఢిల్లీలో కేంద్రమంత్రులు శ్రీ సంజీవయ్య, శ్రీ కొత్త రఘురామయ్యగార్లు ముఖ్యమంత్రిని కలుసుకొని సమాలోచనలు చేశారు.

ఢిల్లీలో ఆంధ్రనాయకుల చర్చల సరళి

హైదరాబాద్, జూన్ 14: ఢిల్లీలో ఆంధ్రనాయకులమధ్యను, కాంగ్రెసు పెద్దల మధ్యను జరుగుతున్న సమాలోచనలు ఇంకా ఒక స్వరూపానికి వచ్చినట్లులేదని ఉభయ వర్గాల అనుచరులకు అందుతున్న వర్తమానాలనుబట్టి తెలుస్తున్నది.

మొదట అనుకున్న కార్యక్రమం ప్రకారం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమేళ ఢిల్లీనుంచి ఇక్కడకు రావలసివుంది. కాని ప్రధానమంత్రి ఆగమనాన్నిబట్టి ముఖ్యమంత్రి ప్రయాణం వాయిదా పడినట్లు తెలుస్తున్నది. ఆయన రేపు హైదరాబాదుకు రావచ్చు.

ఢిల్లీలో శ్రీ సంజీవయ్య శ్రీ రఘురామయ్యలచ్చి ముఖ్యమంత్రిని కలుసుకొని మాట్లాడాలనీ, వీరిమధ్య సంభాషణలు ఎంతో సామరస్యంతో జరిగాయని ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి కోరగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయనను కలుసుకొని కొద్దిసేపు మాట్లాడివచ్చారట.

ముఖ్యమంత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లక ముందు శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిని తమను ఢిల్లీలో కలుసుకొనవలసిందిగా ఉత్తరం వ్రాసి పంపారన్నది తెలిసిన విషయమే.

ఇప్పుడు శ్రీ సంజీవయ్య శ్రీ సంజీవరెడ్డి గార్లను కలవాలని ముఖ్యమంత్రి వ్రతి కూలురు గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఏ విధంగానైనా శ్రీ సంజీవయ్యను శ్రీ సంజీవరెడ్డిని ఒకటి చేయాలని ఈ వ్రతి కూలుర లక్ష్యం అయివుంటుందని ఇప్పటి వారు వ్యాఖ్యానిస్తున్నారు.

పెద్ద నాయకులలో అభిప్రాయ [illegible] సంగతి ఎట్లా

పంజాబ్ ప్రాంతంలో రాష్ట్రపతి పాలన సమస్య

గురువారం నాడు మంత్రివర్గం చర్చ

న్యూఢిల్లీ, జూన్ 14—పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను అమలుచేసే విషయంపై గురువారం నాడు ఇక్కడ సమావేశమైన కేంద్ర మంత్రివర్గం చర్చించగలదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనతో పాటు శాసన సభను రద్దుచేయకుండా, కార్యకలాపాలు కూడా లేకుండా వుంచే అవకాశం వున్నదా? లేదా? అనే విషయం సంబంధమైన విషయంపై అటార్నీ జనరల్ అభిప్రాయం ప్రభుత్వానికి ఇవ్వాళ రాత్రి కాని, రేపు కాని అందుతుంది. పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన విధించి అని కొరే కొంతమంది పంజాబ్, హర్యానా వాసులు, కాంగ్రెసు వాదులు కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే వచ్చి కోరినారు.

పంజాబ్ ముఖ్యమంత్రి రావుసింగ్ మరి కొందరు వాదులకు శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని, పంజాబ్‌లో రాష్ట్రపతి పాలను ప్రవేశపెట్టవద్దని కోరాలని తెలుస్తున్నది. కాని, హర్యానా, పంజాబీసుబా వాయువుల మధ్య అభిప్రాయ భేదాలు మాత్రం అలా కొనసాగుతూనే వున్నాయి. అంతకుతోడు ముఖ్యంగా కేంద్రం రాష్ట్రపతి పాలను పెట్టాలని చూస్తున్నది. రాష్ట్రపతి పాలనలో వుండగా అయితే రెండు రాష్ట్రాలు శాంతియుత వాతావరణంలో రూపొందగలవని ప్రభుత్వం అభిప్రాయం.

పోతే 'అటార్నీ జనరల్' గనుక రాష్ట్రపతి పాలనాకాలంలో రాష్ట్రంలోని శాసన సభను రద్దు తాత్కాలికంగా చేసి దరిమిలా అమలుపరచవచ్చునని ఇచ్చిన అభిప్రాయం పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన తప్పదు అనే చెప్పవచ్చు. అలా కాదంటే మాత్రం రాష్ట్రపతిపాలన విషయం అస్పష్టమవుతుంది, ఎందుకంటే పంజాబ్ పున ర్వ్యవస్థీకరణం జరిగిన పంజాబ్ శాసన సభకు దానిపై అని అభిప్రాయాన్ని చెప్పే టందుకుగాను పంపబడివున్నది. శాసనసభ రద్దయినట్లయితే ఇది సాధ్యం కాదు. అలాంటి పక్షంలో హర్యానా, పంజాబ్‌ల వాయువులను రప్పించి, శాంతియుతంగా సంప్రదింపులు [illegible] వాదాల సంగతి ఎట్లా

బెల్గాంలో 2 వేలమంది సత్యాగ్రహుల అరెస్టు

పూనా మెయిల్‌ను అడ్డుకాయించిన ఫలితం

బెల్గాం, జూన్ 14:

మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై బెల్గాం కాంగ్రెసు సంఘం ప్రారంభించిన "సత్యాగ్రహం" సందర్భంగా, నేటి మధ్యాహ్నం బెల్గాం రైల్వేస్టేషన్‌లో బెంగుళూరు వెడుతున్న పూనా మెయిల్‌ను ఆపివేసినందుకు 12 మంది శాసనసభ్యులు ఇద్దరు పార్లమెంటు సభ్యులు సహా సుమారు రెండువేలమందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సత్యాగ్రహం నేటికి ఐదు రోజులుగా కొనసాగుతున్నది.

పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు హెచ్. వి. కౌజల్గి, వి. ఎల్. పాటిల్ నేటి ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

27 మంది స్త్రీలు సహా సత్యాగ్రహులు ఒక మైలు పొడవున రైలుమార్గం మీద తిష్టవేశారు. వారిని పోలీసులు బలవంతంగా తొలగించారు.

రైలు మార్గానికి ఇరువైపులా 30 వేల మందికిపైగా జనం బారులుతీర్చి నిల్చుని, ప్రదర్శకులను ప్రోత్సాహిస్తూ నినాదాలు చేశారు. లాఠీలు కలిగిన వందలాది పోలీసులు ఆ జనం ముందుకు రాకుండా అడ్డు చేశారు.

అంతకు మునుపే ఒకగంట ఆలస్యంగా వచ్చిన ఆ రైలుబండికి దీనితో మరింత ఆలస్యం అయింది.

——o:o——

అమృత్‌సర్, జూన్ 14: అకాలీదల్‌నుంచి తనను బర్తరఫ్ చేయటానికి సంత్ అకాలీదల్ కార్యవర్గానికి హక్కులేదని మాస్టర్ తారాసింగ్ నేడు ఇక్కడ అన్నారు.

భారత ముస్లిం బాలిక అపహరణ

సరిహద్దులు దాటివచ్చిన పాకిస్తానీల దుండగం

కలకత్తా, జూన్ 14—ఒక పన్నెండు మంది పాకిస్తానీలు జూన్ 10 వ తేదీనాడు రాణిగంజ్ పోలీసు స్టేషన్ ప్రాంతంలో భారత భూభాగంలోనికి చొరబడి, ఒక ముస్లిం బాలికను అపహరించుకుపోయిన ఉదంతం ఒకటి ఇప్పుడు వివరంగా తెలియవచ్చింది.

నవాపూర్ జిల్లాకు పశ్చిమంగా రాణిగంజ్ పోలీసు స్టేషన్ ప్రాంతమైన గ్రామంలోనికి 12 మంది పాకిస్తానీలు ప్రవేశించి ఒక ఇంట్లోని మనుషులను కొట్టి ఒక ముస్లింబాలికను ఎత్తుకుపోయారు. వాడియాజిల్లాలోని మరో గ్రామంలోనికి కూడా 20 మంది పాకిస్తానీలు ప్రవేశించి ఒక ఇంటిపై దాడిచేసి 5 వేల రూపాయల విలువమేరకు నగదు, నగలు ఎత్తుకుపోయారు. స్థానికగస్తీ పోలీసులు వీరిని అటకాయించి అందులో ఒకనిని అరెస్టు చేశారు.

పొగాకులు — క్రమమగు పద్ధతిలో పూర్తిగా పదును పరచబడి, సున్నితమైన రుచితో బంగారు రంగుగల శ్రేష్టమగు, మేలైన వర్జీనియా పొగాకు ఆకులు.
మిశ్రమము — చక్కటి సువాసన, ఉత్తమమైన రుచి వచ్చుటకు నిపుణులచేత సరియైన పాళ్లలో, పరిశుభ్రమైన పొగాకుల మిశ్రమము.
ఘాటుతనము — ఎంతో ఘాటుగా కాకుండా, ఎంతో సున్నితంగా కాకుండా, కాల్చుటకు చాలా మంది తమ సంతృప్తి కొరకు కోరే, సరియైన ఘాటునతము.
ప్యాకింగ్ — మీ సంతృప్తికొరకై, పూర్తిగా తాజాదనాన్ని, సువాసనను నిలబెట్టుటకు ఆకర్షణీయమగు, ఆధునికమైన ప్యాకింగ్.



భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-56.
T(P)-653 TEL
Greens' Advtg.

ప్రకటన

హిందీ జూనియర్ సర్టిఫికేట్ ట్రైనింగ్ కాలేజీ, మాతుగూడెం, కెనాల్. 3—7—66 నుంచి పై విద్యాలయము ప్రారంభిస్తున్నదనును. హిందీ ప్రచారాభివృద్ధి పై ప్రభుత్వము వారి "భూషణ" గాని లేదా దానితో సమానమైన ఆంధ్రప్రభుత్వము వారు గుర్తించిన యితర పరీక్షలయందు ఉత్తీర్ణులైనవారు అర్హులగుదురు. 1—7—66 లోగా ఆయా అభ్యర్థులు పై తెలుపబడిన చిరునామాకు పంపవలెను. దరఖాస్తు ఫారము మరియు తదితర వివరములు రు. 1. మనియార్డరు ద్వారా పంపి పొందవచ్చును.
ఈశ్వర లక్ష్మి నారాయణ, ప్రిన్సిపాల్, కనాల్.

ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు
నోటిఫికేషన్
ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలలో గల వివిధ కోర్సులయందు ప్రవేశములకై దరఖాస్తులు ప్రిన్సిపాల్ వారిచే సప్లయి చేయబడిన నిర్ణీత ప్రింటెడ్ దరఖాస్తు ఫారములలోనే 25-6-1966 తేదీనగానిలేక అంతకుముందుగా గాని దాఖలు చేయబడవలెను. చదువదలచిన ఒక్కొక్క కోర్సునకు వేర్వేరు దరఖాస్తు ఫారములు ఉపయోగించవలెను.

వాల్తేరుపందలి ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీలలోగల (యీ క్రింద తెలుపబడిన) వివిధ కోర్సులలో ప్రవేశము పొందుటకు కావలసిన దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్‌ల కొరకు అర్జీలను ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు వారికి మాత్రమే పంపవలెను. పరీక్ష అర్జీతో దరఖాస్తుదారుడు (i) 10"x4" పరిమాణముగల స్వంత అడ్రసు, 20 పైసలు పోస్టలు స్టాంపులుగల కవరునూ, (ii) ప్రిన్సిపాల్, ఎ. యు. కాలేజీ, వాల్తేరు (వారి ఆఫీసు హోదాలో మాత్రమే పంపవలెనుగాని పేరునకు పంపగూడదు) వారికి చెల్లించునట్లు రు. 1/— (ఒక రూపాయి మాత్రమే) విలువగల ఇండియన్ పోస్టల్ ఆర్డరు, వాల్తేర్ పోస్టాఫీసులో చెల్లింపబడునట్లుగా ఒక్కొక్క దరఖాస్తు ఫారముయొక్క విలువ క్రింద, జతపర్చి పంపవలెను. ఈ పోస్టల్ ఆర్డరు 1966 మే 1—వ తేదీకి ముందుగా తీసియుండరాదు. మరియు ఆ ఆర్డరుపీద తేదీలు దిద్దియుండకూడదు. తను ఆర్జీలో అభ్యర్థులు తాము యే కోర్సుందు ప్రవేశింప గోరుచున్నారో స్పష్టముగా వ్రాసివంపవలెను.

పైన తెల్పిన రెండు ఎన్‌క్లోషర్లు లేకుండా పంపిన అర్జీలు గమనింపబడవు. అనగా: (1) స్టాంపులు అంటించిన స్వంత అడ్రసుగల కవరు.
(2) దరఖాస్తు ఫారము ఖరీదు (ఒక రూపాయి పోస్టల్ ఆర్డరు.)

వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలలో చదువుటకు గల కోర్సుల వివరములు:

1. ఇంజనీరింగ్: (i) 5 సంవత్సరముల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ (ii) సివిల్ ఇంజనీరింగులో మూడు ఏండ్ల డిగ్రీ కోర్సు (iii) సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులలో ఎం. ఇ. కోర్సు.
2. టెక్నాలజీ: (i) 5 యేండ్ల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ కెమికల్ టెక్నాలజీ (ii) ఎం. టెక్.
3. ఫార్మసీ: (i) 4 యేండ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఫార్మ్ (ii) ఎం.ఫార్మ్.
4. లా: (i) బి.ఎల్. (ii) ఎం. ఎల్.
5. కామర్స్: (i) ఎం. కామ్. (ii) ఎం. బి. ఎ. (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్)
6. ఆర్ట్స్: ఎం. ఏ. డిగ్రీ ఈ క్రింది కోర్సులలో కలదు:
(i) తెలుగు (ii) ఫిలాసఫీ (iii) హిస్టరీ (iv) ఏన్‌షియంట్ ఇండియన్ హిస్టరీ & ఆర్కియాలజీ (v) పొలిటిక్స్ (vi) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (vii) ఎకనమిక్స్ (viii) ఇంగ్లీషు భాష & సాహిత్యము (ix) సంస్కృత భాష & సాహిత్యము (x) తెలుగు భాష & సాహిత్యము (xi) హిందీభాష & సాహిత్యము (xii) సోషలోజీ (xiii) సోషియాలజీ (xiv) ఆంత్రోపాలజీ (xv) అప్లయిడ్ ఎకనమిక్స్.
7. సైన్సెస్: ఈ క్రింది బ్రాంచిలలో ఎం.ఎస్‌సి., డిగ్రీ. (i) మేథమాటికల్ ఫిజిక్స్ (ii) ఫిజిక్స్ (iii) న్యూక్లియర్ ఫిజిక్స్ (iv) కెమిస్ట్రీ (ఆర్గానిక్, అనార్గానిక్, ఫిజికల్, అనలిటికల్, న్యూక్లియర్ కెమిస్ట్రీలయందు స్పెషలైజేషన్) (v) బాటనీ (vi) జువాలజీ (vii) బియాలజీ (viii) స్టాటిస్టిక్స్.
ఎం. ఎస్‌సి. టెక్నాలజీ: ఈ క్రింది సబ్జెక్టులలో (i) అప్లయిడ్ ఫిజిక్స్ (ii) జియో ఫిజిక్స్ (iii) రేడియోలాజికల్ & బయోఫిజిక్స్ (iv) అప్లయిడ్ బియాలజీ,
8. పాస్టు గ్రాడ్యుయేట్: కో ఆపరేషన్ మరియు రూరల్ స్టడీస్‌లలోడిప్లొమా కోర్సు
9. ఈ క్రింది సబ్జెక్టులలో డిప్లమా కోర్సులు: (i) లైబ్రరియన్ షిప్, (ii) హిందీ, (పార్ట్ టైమ్ కోర్సు), (iii) ప్లే రైటింగ్ (పార్ట్ టైమ్ కోర్సు), (iv) ప్లే డైరెక్షన్ (పార్ట్ టైమ్‌కోర్సు), (v) ఆక్టింగ్ (పార్ట్ టైమ్ కోర్సు).

ఎల్. రామనాథం,
ప్రిన్సిపాల్,
ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీస్, వాల్తేరు

గమనిక: అభ్యర్థులకు దరఖాస్తు ఫారములు 1 జూన్, 1966 నుండి పంపబడుచున్నవి.

ఏకాంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, నవ్యత వారుత్రిక, భారతులను పారిస్తూంత దాధ్యతా పై కయించుకొనుటకుమ్యూన్ ఏజంట్లు కావలెను

ఊరు:	ఏజంట్:
నందూరు	— గుంటూరు
చెరుకుపల్లి	— గుంటూరు

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం
కావలెను
No. AAA1/F1/1315/65
తేది 8—6—66

వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలోని ఈ క్రింది ఉద్యోగాలకు దరఖాస్తులు విరోరబడుచున్నవి.

సివిల్ ఇంజినీరింగ్ విభాగం

(1) మెకానిక్ (సీనియర్ గ్రేడ) —2 ఖాళీలు,
వేతనం స్కేలు రూ 180—7—250.
అనుభవం: ఎర్క్‌షాప్ / లేబొరేటరీ మెకానిక్‌గా పదేళ్ళకు తక్కువ కాకుండా అనుభవం ఉండాలి.

(2) ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్: 1 ఖాళీ,
వేతనం స్కేలు: రూ. 180—10—300.
యోగ్యత & అనుభవం: ఎస్.ఎస్.ఎల్.సి. దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత, ఎక్సెలెన్స్‌పిటల్ థియొడొలిటస్ మొదలైన ప్రెసిషన్ పనిముట్లుతో పాడడంలో కనీసం ఏడు సంవత్సరాలకు తక్కువకాకుండా అనుభవం ఉండాలి.

ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం

(1) మెకానిక్ (సీనియర్ గ్రేడ్) 2 ఖాళీలు
(ఎ) ఎలెక్ట్రికల్ లేబొరేటరీలో 1 (బి) మెకానికల్ & జనరల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ లేబొరేటరీలో 1
వేతనం స్కేలు: రూ 180—7—250
యోగ్యతలు:
(ఎ) ఎలెక్ట్రికల్ లేబొరేటరీలో మెకానిక్: ఇంజినీరింగ్ కళాశాల ప్రమాణంలో వున్న ఎలెక్ట్రికల్ లేబొరేటరీలో అన్నిరకాలయిన యంత్రాలకు సంబంధించి కనీసం 10 సంవత్సరాల అనుభవం వుండాలి. వర్క్‌షాప్ పనిక్షేత్రంలో కూడా అనుభవం కలిగిఉండాలి.
(బి) మెకానిక్ & జనరల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ లేబొరేటరీలో మెకానిక్: ఇంజినీరింగ్ కళాశాల ప్రమాణంలో వున్న వర్క్‌షాపులలో అన్ని రకాలయిన యంత్రాలకు సంబంధించి కనీసం 10 సంవత్సరాల అనుభవం, ఎలక్ట్రికల్ తదితర పనిముట్లు మరమ్మత్తులో అనుభవం కావాలి.

బాగా నిపుణులయినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం

మెకానిక్ (సీనియర్ గ్రేడ)—1 ఖాళీ.
వేతనంస్కేలు: రూ 180—7—250,
యోగ్యతలు:
(ఎ) కనీసం ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణత.
(బి) ఆటోమొబైల్ మెకానిక్, లేదా ఇంజన్ మెకానిక్, లేదా ఎయిర్‌కండిషనింగ్ మెకానిక్ & రెఫ్రిజిరేషన్ మెకానిక్ లేదా ఇన్‌స్ట్రుమెంటల్ మెకానిక్ గ్రేడ్లలో ప్రభుత్వం దగ్గర నుంచి గ్రేడ్ సర్టిఫికేట్ పొందివుండాలి.
(సి) ఆయా ట్రేడ్‌లలో 10 సంవత్సరాల ప్రత్యక్ష అనుభవం ఉండాలి.

పరీక్షకేట్ల నకళ్ళతోపాటు దరఖాస్తులను ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు (వాల్తేరు) వారికి 27—6—1966 తేదీలోగా అందజేయాలి.

ఇదివరకే ఉద్యోగంలో ఉన్నవారు తమపై అధికారులద్వారా దరఖాస్తులను పంపాలి.

(సం) పి. వి. వి. శేషగిరి, రిజిస్ట్రారు.
విశ్వవిద్యాలయం, వాల్తేరు, జూన్ 7, 1966.



ఆంధ్ర ఏజెంట్లు: ది క్రెడిట్ ప్రొమోషన్ కార్పొరేషన్, పి. బి. బాక్సు: 350, విజయవాడ—2.

శ్రీకాకుళం, విశాఖపట్నం మరియు తూర్పుగోదావరిజిల్లాలలో విద్యుచ్ఛక్తి వినియోగదారులకు

నోటీసు

1966 జూన్ 1వ వారంలో దిన పత్రికలలో పాక్షిక మార్పులతో చేసిన ప్రకటన దృష్ట్యా మాచ్‌లండ్ పవర్ హౌస్‌లో నీటిమట్టం చురుకుగా దిగజారినందున, ఈ తరుణ పోర్కొన్న కార్యక్రమం ప్రకారం విద్యుచ్ఛక్తి అభ్యం కాగలదని తెలియ జేయడమైనది.

లోగడ పేర్కొన్న అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పొందుతున్నాయి.

లోగడ పేర్కొన్న అత్యవసర సేవా సంస్థలు మినహా, అన్ని చిన్న పట్టణాలు ఉదయం 6 గంటల నుంచి 11 గం. వరకు విద్యుత్ సప్లయి పొందడంలేదు.

అత్యవసరం కాని పరిశ్రమలన్నీ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్‌సప్లయి పొందడంలేదు. అయితే సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వారికి అవసరమైన కనీస లైటింగ్ పొందడానికి మ్యూకోమీ అనుమతినివ్వబడుతున్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు, వారికి లోగడ తెలియ జేయబడిన మేరకు విద్యుత్ సరఫరా చేయబడుతుంది.

కావున పైన సూచించిన విధముగా విద్యుత్తుకై అభ్యర్థించి విద్యుచ్ఛక్తి వినియోగదారులు యావన్మందీ గమనించవలసిందిగా విజ్ఞప్తి చేయబడ్డారు. ఈ సందర్భంలో పూర్తిగా సహకరించి, సర్వులు సహేతరకు విద్యుత్ సరఫరా కొరకు పోటీపడ్డ చూడాలనిదిగా విజ్ఞప్తి చేయబడ్డారు.

(సం) టి. ఎల్. న్యాయమి,
మానేజింగ్ ఇంజనీర్, ఆపరేషన్, విశాఖపట్నం.

దర్భాంగ సమీపంలో రైలు ప్రమాదం

దర్భాంగ, జూన్ 14: ఈశాన్య రైల్వేలోని కమలా—బలాన్ సంతెన వీరి ప్రయాణిస్తుండగా నిన్న ఉదయం, జంజర్‌పూర్ సమీపంలో 304 డౌనుకు స్టీమ్‌సెంజరు బండి బోగీలు తొండు పట్టాలు తప్పి నిలిపోయినవి. ప్రమాదానికారణాలు తెలియరాలేదు. ఈ సంఘటనలో ఎవరూ గాయపడ్డంగాని మృతి చెందటంగాని సంభవించలేదు.

సవరణ

తేది 11—6—66 ఆంధ్రపత్రికలో ప్రకటించిన ఇమ్మం, కేసిక్ ట్రైనింగ్ స్కూళ్లకు ప్రవేశముల ప్రకటనకు సవరణ—
1. ఇమ్మంలో జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసరుగారి కార్యాలయంలో దరఖాస్తు ఫారములు అందుకొనుటకు ఆఖరు తేది: 15.6.66
2. ఇమ్మం యం. పి. పాఠ్. స్కూల్‌లో ఇంటర్వ్యూ తేది: 22.6.66.

(సం.) డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, ఇమ్మం.

జిమ్మివారి లివర్‌క్యూర్
నిద్దలయొక్క లివర్ మరియు, స్ప్లీన్ వ్యాధులకు ప్రత్యేక ఔషధము.
జిమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

ఉరవకొండ గ్రామ పంచాయతీ నోటీసు

1966—67 వ సంవత్సరమునకు ఉరవకొండ గ్రామ పంచాయతీ ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు 20—6—66 తేదీ సాయంకాలము 4 గంటలవరకు ఉరవకొండ గ్రామ పంచాయతీ కార్యనిర్వాహకాధికారిచేగాని, వారి అధికారమును పొందినవారిచే గాని తీసికొనబడును. అదే రోజున సాయంకాలం 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున, రాబడిన టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు మొత్తము రూ. 20/— చెల్లించవలెను. తక్కిన వివరములు ఆఫీసు పని చేయుకాలములో ఈ క్రింద సంతకము చేసినవారినుండి తెలుసుకొనవచ్చును.
ఉరవకొండ, 9.6.66 (సం.) కె. బుజెన్ సాహెబ్, కార్యనిర్వాహకాధికారి.



తామర, దురద, చలి మరియు కలిగే మచ్చలు నివారణ మరియు మెరుగునకు బి-టెక్స్ కొనుడి.

అంగడి అమ్మకము

నగరి పురజనులకు: అయ్యా, బజారువీధిలో 56/6 నెంబరుగల వాస్తవం అంగడిని విక్రయించుచున్నారు. పలువురు యీ క్రింది అడ్రసువారితో సంప్రదించగోరిన పైనది.
పి. ఎం. సైదుద్, ఎలక్ట్రిషియన్, నగరి.

గుంటూరు డివిజన్‌లో జమాబందీ బహిష్కరణ

—గ్రామాధికారుల చర్య

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూన్ 14: నెల్లూరు జిల్లా, గుంటూరు డివిజన్, వెంకటగిరి తాలూకాలో జమాబందీ బరువుతున్నప్పుడు, జమాబందీ ఆఫీసరుగారైన సబ్—కలెక్టర్ గ్రామాధికారులను రైతులముందర నగరమంగా చూడలేదని, అవమానపరచి రైతులు వస్తుకు కొన్ని పనులు చేయడం కష్టమని, వెంకటగిరితాలూకాకు చెందిన 300 మంది గుంటూరు తాలూకాకు చెందిన 300 మంది మొత్తం 600 మంది గ్రామాధికారులు జమాబందీకి పోలేదు.

రైతులముందు గ్రామాధికారులను అవమానపరచారని, ప్రభుత్వప్రధాన కార్యదర్శికి, ముఖ్యమంత్రికి, పున్నతాధికారులకు తంతి వార్తలు పంపారు.

తాలూకా గ్రామాధికారుల సంఘం అత్యవసరంగా సమావేశమై సమ్మె నిర్ణయం తీసుకున్నారు.

వెంకటగిరి తాలూకాలో లక్ష రూపాయల వరకు రెవిషన్ ఇచ్చారు. పన్నులు లేనందున రైతులు కష్టపడుతున్నారు. అయినప్పటికీ గ్రామాధికారులు బకాయిలను వసూలు చేశారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి రికార్డులను తయారు చేసి వసూళ్లు చేశారు. ఏమాత్రం కొద్ది బకాయి వున్నప్పటికీ జమాబందీ అధికారి అతిదీనంగా ప్రవర్తించినట్లు తెలుస్తున్నది. మూడు గంటలకు రావలసిన జమాబందీ అధికారి రాత్రి 7 గంటలకు వచ్చి 12 గంటలవరకు జమాబందీచేసి వందకు గ్రామాధికారులు భోజనం లేక అవస్థపడ్డారు.

గ్రామాధికారులు ముఖ్యమంత్రికి, పున్నత అధికారులకు ధరఖాస్తులను పంపుకొన్నారు.

నేడు గుంటూరు తాలూకా జమాబందీకి గ్రామాధికారులు ఎవరూ పోలేదు. జమాబందీ అధికారి పేర్లను పిలిచి కొద్దిసేపు కూడా వేచివుండకుండా వెళ్ళిపోయినట్లు తెలుస్తున్నది.

—:o:—

శ్రీలంక సి. ఐ. డి. లు లండన్ పయనం

ప్రభుత్వంపై కుట్రకేసుమీద దర్యాప్తు సందర్భంగా

కొలంబో, జూన్ 14: గత ఫిబ్రవరి 17వ తేదీన ప్రభుత్వంపై తిరుగుబాటుకు జరిగిన కుట్రపై దర్యాప్తు సందర్భంగా సింహళానికి చెందిన గూఢచారిశాఖ ఉన్నత అధికారులు ఇద్దరు సింహళం సైన్యాధికారి మేజర్ జనరల్ ఉదుగమగూను కలుసుకొనేందుకు నగర జైలుకు వెడుతున్నారు.

శ్రీ ఉదుగమగూ బ్రిటన్, స్విట్జర్లాండ్‌లలో ఆయుధ కర్మాగారాలను పరిశీలించేందుకు మార్చినెలలో బయలుదేరి వెళ్లారు. కుట్రపై దర్యాప్తు ముగుస్తూతో ఆయన పిలాపంలో లేరు.

ఈ కుట్రతో సంబంధం వున్నట్టు అనుమానింపబడినవారు, సమ్మెలు ఇచ్చిన ప్రకటనల సందర్భంలో మేజర్ జనరల్ ఉదుగమగూ పేరు వినబడిందని ఒక పత్రికావార్తల్లో తెలుస్తోంది. ఈ కుట్రతో సంబంధం వున్నదన్న అనుమానంపై చెప్పుమంటే పైన కూలు, ఒక బలవద్రక్షిత్తులతోనూ మొత్తం 20మంది ప్రస్తుతం నిర్బంధంలో వున్నారు.

—:o:—

రాష్ట్రరాజకీయాలు: పి. వి. జి. రాజు పైఖరి

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, జూన్ 14: శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి ఒక్కుమ్మడిగా భారతంలో, తాము కేంద్ర స్థానంలో శ్రీ సంజీవరెడ్డివర్గాన, రాష్ట్ర స్థానంలో శ్రీ బ్రహ్మానందరెడ్డివర్గాన ఉన్నామని సాంస్కృతిక వ్యవహారాలమంత్రి, రాష్ట్ర ఎన్నికల సంఘం సభ్యుడు అయిన శ్రీ పి. వి. జి. రాజు నేడు పత్రికా ప్రతినిధులతో కూలంకుషంగా తెల్పారు.

సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి గారల మధ్య వివాదం కలదనిగాని, ఆ వివాదం స్వభావంగాని తమకు తెలియదని కూడా ఆయన చెప్పారు. "వారు (శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి) కాదు చెబితత్వం, ఇద్దరూ ఒకటేనని మేము భావిస్తాము" అని వివరించారు.

ఎన్నికల సంఘం సమావేశానికి వారు హాజరైవుంటే ఏమి జరిగేదనిగా ఒక విలేకరి ప్రశ్నించగా, ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని ఆయన జవాబిచ్చారు. శ్రీ పి. వి. జి. రాజు తమవర్గాన ఉన్నారనుటూ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చేసిన కూడనగార్గి అనగా, శ్రీ రాజు ఇలాఅన్నారు: "అయిన ఆ మాటు ఎలా అనగలరు? భారత్ వద్ద కార్యక్రమానికి గుర్తింపు వ్రాసి అనంతరం నేను అయితే మంత్రిత్వశాఖ సమావేశాలలో అన్న, పిలిగా కలుసుకోలేదు."

ప్రభుత్వరంగసంస్థల నిర్వహణపై సదస్సు

న్యూఢిల్లీ, జూన్ 13—ప్రభుత్వ రంగ సంస్థలను సమర్థవంతంగా నిర్వహించటం, వాటిమంచి వ్యయంగా లాభాలు తేకూరటం మొదలుగాగల సమస్యలపై చర్చించే నిమిత్తం ప్రధాని ఇందిరాగాంధీ పిల్చాలు చేస్తున్న సమావేశం రెండు ఖండాల ప్రాంతంలవారుగలదని. ముఖ్యమైన ప్రభుత్వ రంగసంస్థల నిర్వహణాధికారులు కాబోతే కాక, ప్రముఖ్యమైన పైచేయి సంస్థల అధికారులను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు అధికారులు.

పూళ్లగ్రామంలో 200 ఇళ్లు దగ్ధం

ధాన్యం, కరెన్సీనోట్లు బుగ్గిపాలు

పూళ్ళ, జూన్ 14: పశ్చిమ గోదావరిజిల్లా పూళ్ళ గ్రామంలో నిన్న మధ్యాహ్నం 12 గంటలకు సంభవించిన అగ్ని ప్రమాదంలో సుమారు 200 ఇళ్ళు దగ్ధమైపోయినవి. నష్టము దాదాపు 2 లక్షల రూపాయలవరకు ఉండునని అంచనా వేయబడినది. కొన్ని ఇండ్లలో ధాన్యము, కరెన్సీ నోట్లు, పసుగ్రాసము కూడా దగ్ధమైనవి. కరణము మంచినీళ్ళు గారలు, ఘోసు వేసిన వెంటనే ఏలూరు, లాడేవల్లగూడెములనుండి అగ్నిమాపక దళముల వారు వచ్చి పరిస్థితిని అదుపులోనికి తీసికొని వచ్చారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదము ఇంతకు ముందెన్నడు జరుగలేదని భావించుచున్నారు. కాలిపోయిన ఇండ్లవారికి పూళ్ళ గ్రామములో శ్రీ పద్దుల గోపాలరత్నము, శ్రీ పర్లపాటి నారాయణ అప్పారావు, శ్రీ పుప్పాల వేణుగోపాలరావుగారలు, భోజన వసతుల ఏర్పాటు చేయించినారు. గ్రామములో ఇంకా అగ్నిబాధితులు సహాయార్థము కృషి చేయుచున్నారు. తీపిదోలు వంటి యితి సమితి అధ్యక్షులు, శ్రీ వట్టి బంగారయ్యగారు. అగ్ని ప్రమాదము జరిగిన ప్రదేశమును పరిశీలించి, బాధితులకు తమ సానుభూతిని తెలియచేసినారు.

—:o:—

కాంగ్రెసు సంస్థ ఎన్నికల సన్నాహం

సభ్యులను చేర్చించమని ప్రదేశ కమిటీలకు ఆదేశం

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, జూన్ 14—1966 సంవత్సరంకెగాను ప్రాథమిక సభ్యులను, క్రియాశీలక సభ్యులను చేర్చుకోవాల్సిందిగా అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అన్నిటికీ సర్క్యులర్‌లు పంపించింది. ఈ సభ్యులను చేర్చుకోవడానికి 1966 డిసెంబర్ 31 దాకా గడువు వున్నది. కాంగ్రెసు పార్టీ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల తర్వాత అనగా 1967 తర్వాత జరగవచ్చు. ఈ ఎన్నికలకూ 1966 లోని సభ్యుల జాబితాకు చాలా దగ్గరి సంబంధం వుండగలదు. కనుక చాలినన్ని సభ్యత్వపు ఫారాలను కార్యకర్తలకు అందజేయాలని ఆదేశించడం జరిగింది.

1966,—67 సంవత్సరపు ప్రాథమిక సభ్యుల ప్రాథమిక మీదనే క్రియాశీలక సభ్యులను చేర్చుకొనడం జరుగుతుంది.

—:o:—

రాజధానిలోని రేషన్ దుకాణాలలో మేలిరకం బియ్యం అదృశ్యం

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, జూన్ 14: నగరంలోని రేషన్ షాపులలో మంచి మేలురకం బియ్యం అదృశ్యమై పోయినవని, ఆ రకం బియ్యం కొనుక్కునే పక్కన గలవారికిమాత్రం బియ్యం నిల్లలు చేయబడుతున్నవని ఫిర్యాదులు వస్తున్నాయి.

మేలు రకం బియ్యం లేనే చేటులో ఆహార వాణిజ్య సంస్థ గోదాములు నుంచి నిల్లలు అవుతున్న బియ్యాన్ని తమ వినియోగదారులకు సరిపడే పోస్తున్నామని, అందువల్ల తమను నిందించ వీలులేదని రేషన్ దుకాణదారులు చెబుతున్నారు.

ఔషధాల ప్రమాణాల పెంపుదల చర్యలు

కనీస నిబంధనలు పాటించని ఉత్పత్తిదారుల లైసెన్సుల రద్దుకు ప్రత్యేక సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, జూన్ 13: అవుషధాల నియంత్రణ చట్టం ప్రకారం కనీస అవసరాలను కూడా గమనించని అవుషధాల ఉత్పత్తిదారుల లైసెన్సులు రద్దు చేయాలని, ఆరోగ్య, కుటుంబ నియంత్రణ మంత్రిత్వశాఖ నియమించిన సంఘం సిఫార్సు చేసింది.

ఉత్పత్తిదారులు, ముఖ్యంగా చిన్నరకం ఉత్పత్తిదారులు, అడుగు ఉత్పత్తి చేసిన వస్తువులు ప్రమాద రహితంగా ఉండేందు అవసరమైన ప్రాథమిక జాగ్రత్తల విషయంలో కూడా చాలా నిర్లక్ష్యంగా ఉంటున్నారని సంఘం పేర్కొన్నది. అలాంటి ఉత్పత్తిదారులలో అంతర్జాతీయ ప్రమాణాలకు లోపించిందనటానికి స్పష్టమైన పొస్ట్యాధారాలున్నవని, ఫ్యాక్టరీలను ఇన్‌స్పెక్టర్‌లు గాని మరే యితరులు గాని పర్యవేక్షించడం వారు చేసే పనిగానూ, వారి అతి జాగ్రత్తను, బాధ్యతల నిస్పృహతో సూచన అని సంఘం విమర్శించింది.

సంఘంలో అవుషధాల కంట్రోలర్, గుజరాత్, మహారాష్ట్రల అవుషధాల కంట్రోలు నిర్వహణశాఖ డైరెక్టర్లు సభ్యులుగా ఉన్నారు.

కుదాన నట్టిలిలను చూపడం, దొంగ రికార్డులు సృష్టించటం దాదాపు ఒక ఫ్యాషన్ అయి పోయిందని, అలాంటి తప్పుడు కార్యకలాపాలను అజ్ఞత వల్లనో, కావాలనే అవుషధాల కంట్రోలర్లు కూడా కనుగొనలేక పోతున్నారని, సంఘం పేర్కొన్నది.

పూర్తి కాలం పనిచేసే కంట్రోలింగ్ అధికారులు నియమించబడని రాష్ట్రాలలో, ఆ అధికారులు ఫ్యాక్టరీలకు దాదాపు వెళ్లటము జరిగిన సంఘానికి తెలియ వచ్చింది.

ఉత్పత్తిదారులపై లైసెన్సులు రద్దు చేసే ముందు, ఇద్దరేసి ఇన్‌స్పెక్టర్లతో కేంద్ర ప్రభుత్వం రెండు బృందాలను నియమించాలని, వారు ప్రతి యూనిట్‌నూ పరిశీలించి రాష్ట్ర లైసెన్సింగ్ అధికారులకు తగు చర్యకైనా నిమిత్తం సిఫార్సులు చేయాలని సంఘం సూచించింది.

కొత్త కంపెనీలకు లైసెన్సు లిచ్చే విషయం, కేంద్ర అవుషధాల కంట్రోలు సంస్థ అధికారి నొకరికి ఆ లైసెన్సింగ్‌తో సంబంధం కలుగజేయాలని సంఘం సిఫార్సు చేసింది. కొత్త లైసెన్సుల విషయంలో మండల అధికారికి సంబంధం ఉండేలా చేసేందుకు, ప్రభుత్వం యిదివరలో ఆలోచించిన కేంద్ర ప్రభుత్వపు మండలాల సంస్థలను నెలకొల్పాలని సంఘం సూచించింది.

అవుషధాల కంట్రోలు చట్టం పటిష్ఠంగా అమలు జరిపేందుకు, వినియోగదారుకు తగినంత రక్షణ కలిగించేందుకు సంఘం సవివరంగా కొన్ని పరిష్కార చర్యలు, సూచించింది.

అమ్మకం జరిగే చోటును పరిశీలించటం కన్నా, ఉత్పత్తి జరిగే చోటును పరిశీలించటానికి అధిక ప్రాధాన్యం యివ్వాలని సంఘం భావిస్తున్నది. మందులు తయారయ్యే చోటనే నాణ్యతను పరిచూసినట్లయితే, అమ్మకాలు జరిగేచోట చట్టం అమలు సమస్యలు తగ్గిపోతాయి.

అలాటుగా మారే లక్షణం ఉన్న మందుల తయారీకి, అమ్మకాన్ని, ఎన్నిక చేసిన కొద్ది మంది ఉత్పత్తిదారులకు, మందుల పేరు వారికి పరిమితి చేయటం, నిల్వ మందుల పునర్వర్గీకరణ, మొదలైనవి కూడా సంఘం సూచించింది.

మార్కెటు కార్పొరేట్స్ విడివిడిగా అమ్మకం చేయటం మందులషాపులకు పరిమితం చేయాలని, మిగతా వారు ఉత్పత్తిదారులు నిల్వలు చేసిన విధంగానే అమ్మేటట్లు చూడాలని సంఘం సిఫార్సు చేసింది.

—:o:—

అక్రమ లాభారనపై యువత పోరు

అఖిలభారత యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి

వచ్చమారీ, జూన్ 13: దేశంలోఅక్రమ లాభార్జనము, దొంగ మార్కెట్ వ్యాపారాన్ని నిరోధించటంలో యువజనులు సమాయత్తమవాలని, అఖిలభారత యువజన కాంగ్రెస్ నేడు కోరింది.

గత శనివారం నాడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభించిన యువజన శాంతి సమావేశ సందర్భంగా యువజన కాంగ్రెస్ మరొకసారి నేడు సూచించింది.

మనవళ్ళ రెండు రోజులు జరపాలని ముందుగా నిర్ణయించినప్పటికీ, రేట్లు పెరుగుతూ పిండిలో జరగాలా, ఇంగ్లీషులో జరగాలా అన్న విషయమై వివాదం జరగటం వల్ల సభ ఒక రోజు పొడిగించబడింది.

దేశ తీరుబాటు కలిపితం చేస్తున్న అక్రమ లాభార్జన, దొంగ మార్కెట్ వంటి సాంఘిక దురలవాట్లపై జరిగే యుద్ధంలో భారతీయ యువజనం అగ్రభాగంలో ఉండాలని మరొక ఒక తీర్మానంలో కోరింది.

సంఘర్ష ప్రదాళికలో యువత సమిలిత 'శక్తివంతంగా' పాల్గొనాలని కోరుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు అయిన పత్యవదేశ్ న్యాయ పాయ మంత్రి శ్రీ అర్జున్‌సింగ్ మ

దేశంలో తయారయ్యే వస్తువుల జాబితా త్వరలో ప్రకటన

ధరల పెరుగుదల నిరోధానికి ప్రభుత్వ చర్యలపై కేంద్ర ఆర్థికమంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14

దేశంలో తయారయ్యే వస్తువుల జాబితాను ప్రభుత్వం ప్రకటిస్తుందనీ, రూపాయి మారకం విలువ తగ్గింపును పురస్కరించుకుని ఆ వస్తువుల ధరలు పెంచరాదనీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శరీంద్రచౌధురి, రాజధాని నగరంలోఉన్న సోషలిస్టు కాంగ్రెసు సభ్యుల సమావేశంలో తెల్పారు.

కైరళ ముఖ్యమంత్రి డా. రాలీసుబాగ్ సింగ్, మాజీ కేంద్ర మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్, రూపాయి మారకం విలువ తగ్గింపు పరిణామాలపట్ల ప్రభుత్వం చేసిన కొన్ని అంచనాలను ఆమోదించలేకపోయారు. పార్టీ కార్యదర్శి శ్రీ కె. పి. పంత్ రూపాయి మారకం విలువ తగ్గించేందుకు ప్రభుత్వం విస్మరించియున్న సమయంపట్ల విచారం వ్యక్తం చేశారు.

ఆర్థికమంత్రిపై ప్రశ్నలవర్షాన్ని శ్రీ కె. పి. పాండే ప్రారంభించారు.

శ్రీ చౌధురి ప్రత్యుత్తరమిస్తూ, రూపాయి మారకంవిలువ తగ్గించటంవల్ల తమకు గత్యంతరం లేకపోయిందన్నారు. అయితే ఆ చర్యను విజయవంతం చేయడానికి ధరలను నిలకడగా ఉంచటం అవసరమని అంగీకరించారు.

రూపాయి మారకం విలువను ఏ పరిస్థితులో తగ్గించవలసి వచ్చిందో వివరిస్తూ, తమకు పూర్వం ఆర్థికమంత్రులు ఎనుమతుల ప్రత్యామ్నాయ పథకాలు, దిగుమతుల ఎక్సైజ్ టారిఫ్ మినహాయింపు, మొదలైనవాటిని ప్రవేశపెట్టారనీ, ఒకవిధంగా ఇది రూపాయి మారకంవిలువ తగ్గించటమేనని శ్రీ చౌధురి తెల్పారు.

అలాగే విదేశాలలో పరిగ్రహాలు బంగారం రు. 65 లకు లభించగా మనదేశంలో దాని ఖరీదు రు. 135 లనీ, బంగారం దొంగతనంగా రావాడ అయినా, లేక దిగుమతి చేసుకొనబడినా, మన్తురూపంలో మూల్యం చెల్లించవలసి ఉంటుందనీ అన్నారు. నిజానికి ఈనాడు రూపాయి కొనుగోలుశక్తి 1947 లోకంటే తగ్గిపోయిందని కూడా చెప్పారు.

రూపాయి మారకం విలువ తగ్గించటం రోగికి అవసరమైన ఔషధం ఇవ్వటంలాంటి చర్య అనీ, మందు ఒక మోతాదులో ఇవ్వబడి ఇవ్వాలో దేన మరొక నెల గడిచిన తరువాత మోతాదులో ఇవ్వాలో తాను నిర్ణయించుకోవలసి వచ్చిందని ఆర్థికమంత్రి చెప్పారు.

ఇంటివద్ద తీసుకునేందుకు మరో ఎనిమిది మాసాలు చేసివుండవలసిందన్నభావాన్ని పార్టీసభ్యుడుగా తాను అర్థం చేసుకోగలమని, అయితే కొన్నిమాసాలు చేసివుంటే ఇప్పటికంటే కూడా అధమస్థాయిలోనే పరిస్థితి ఉండేదని ఆయన తెల్పారు.

కేంద్రంలో "కంట్రోలు వ్యవస్థ" నొకటి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ప్రస్తావించి, అవసరాలలో ఇదివరకే ఒక సంస్థ ఏర్పడి, అవసర పదార్థాల ధరలు, సరఫరాలనుగూర్చి సమాచారం సేకరిస్తున్నదనీ, విద్యావంతులకుల ధరలతీరుపుగూర్చి కూడా సమాచారం సేకరిస్తున్నారనీ తెల్పారు. పాఠశాలకువెళ్లే పిల్లలకు కావలసిన కలాలు, పెన్సిలు వగైరా వస్తువులను కూడా నిత్యావసర వస్తువుల జాబితాలో చేర్చటం జరుగుతోందన్నారు.

రూపాయి మారకం విలువను ఏ పరిస్థితులో తగ్గించవలసి వచ్చిందో వివరిస్తూ, తమకు పూర్వం ఆర్థికమంత్రులు ఎనుమతుల ప్రత్యామ్నాయ పథకాలు, దిగుమతుల ఎక్సైజ్ టారిఫ్ మినహాయింపు, మొదలైనవాటిని ప్రవేశపెట్టారనీ, ఒకవిధంగా ఇది రూపాయి మారకంవిలువ తగ్గించటమేనని శ్రీ చౌధురి తెల్పారు.

అలాగే విదేశాలలో పరిగ్రహాలు బంగారం రు. 65 లకు లభించగా మనదేశంలో దాని ఖరీదు రు. 135 లనీ, బంగారం దొంగతనంగా రావాడ అయినా, లేక దిగుమతి చేసుకొనబడినా, మన్తురూపంలో మూల్యం చెల్లించవలసి ఉంటుందనీ అన్నారు. నిజానికి ఈనాడు రూపాయి కొనుగోలుశక్తి 1947 లోకంటే తగ్గిపోయిందని కూడా చెప్పారు.

రూపాయి మారకం విలువ తగ్గించటం రోగికి అవసరమైన ఔషధం ఇవ్వటంలాంటి చర్య అనీ, మందు ఒక మోతాదులో ఇవ్వబడి ఇవ్వాలో దేన మరొక నెల గడిచిన తరువాత మోతాదులో ఇవ్వాలో తాను నిర్ణయించుకోవలసి వచ్చిందని ఆర్థికమంత్రి చెప్పారు.

ఇంటివద్ద తీసుకునేందుకు మరో ఎనిమిది మాసాలు చేసివుండవలసిందన్నభావాన్ని పార్టీసభ్యుడుగా తాను అర్థం చేసుకోగలమని, అయితే కొన్నిమాసాలు చేసివుంటే ఇప్పటికంటే కూడా అధమస్థాయిలోనే పరిస్థితి ఉండేదని ఆయన తెల్పారు.

కేంద్రంలో "కంట్రోలు వ్యవస్థ" నొకటి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ప్రస్తావించి, అవసరాలలో ఇదివరకే ఒక సంస్థ ఏర్పడి, అవసర పదార్థాల ధరలు, సరఫరాలనుగూర్చి సమాచారం సేకరిస్తున్నదనీ, విద్యావంతులకుల ధరలతీరుపుగూర్చి కూడా సమాచారం సేకరిస్తున్నారనీ తెల్పారు. పాఠశాలకువెళ్లే పిల్లలకు కావలసిన కలాలు, పెన్సిలు వగైరా వస్తువులను కూడా నిత్యావసర వస్తువుల జాబితాలో చేర్చటం జరుగుతోందన్నారు.

ప్రపంచ శాంతి సంఘ సమావేశం

చైనా, అల్బేనియాల ఆక్రోశం

జనీవా, జూన్ 13: కమ్యూనిస్టుల మధ్యలో ఇక్కడ ప్రారంభమైన ప్రపంచ శాంతిసంఘం సమావేశంలో నిన్న "ప్రజాస్వామ్య విరుద్ధమైన పద్ధతులపట్ల" చైనా, అల్బేనియా ప్రతినిధులు నిరసన తెలిపారు.

వక్తలు వని నిమిషాలేసేపు మాత్రమే మాట్లాడాలి, అజెండాలోని అంశాలపై మాత్రమే వ్యాఖ్యానాలు చేయాలనీ, అనుమతి పొందనిపత్రాలను జారీచేయరాదని ఉత్తర్వులు విధించడంపట్ల ఈ ప్రతినిధులు అభ్యంతరం తెలిపారు.

చైనా ప్రతినిధివర్గం వాదకుడు శ్రీ లిసు మిన్ మాట్లాడుతూ, ఈ పరిమితులు ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాలను పూర్తిగా విరుద్ధమని అన్నారు.

ఈ సమావేశం అజెండాలో వియత్నాం సమస్య, వస్తుత అంతర్జాతీయ పరిస్థితి, నిరాయుధీకరణ, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో ప్రజల స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారానికి సంబంధించిన సమస్యలు కలవు.

వియత్నాం ప్రజలకు విజయమైనవత్రుపు బెరో తెలియజేయబడడం ఖచ్చితంలేని వారు ఈ అంశాలను ప్రవేశపెట్టారని అల్బేనియా ప్రతినిధి అన్నారు.

అగ్ని ప్రమాదాలపై న్యాయవిచారణ

విజయవాడలో జిల్లా పరిషత్ అతిథిగృహంలో 19 నుండి ప్రారంభం

విజయవాడ, జూన్ 14: ఇటీవల ఇక్కడ జరిగిన అగ్నిప్రమాదాల విషయమై న్యాయవిచారణ ఇక్కడ 19 వ తారీఖు నుండి ప్రారంభమవుతుంది. జిల్లాపరిషత్ అతిథిగృహంలో ఈ విచారణ జరుగనుందని ప్రజలు తమసౌకర్యం కొరకు, యిందుకు సంబంధించిన పత్రాలు దాఖలుచేసే వ్యాయవాదులు విచ్ఛలయాలు తీసుకొనేందుకు వీలుగా న్యాయవిచారణ కమిషన్‌లో సమాచారంయివ్వనందిగా విచారణ కమిషన్ శ్రీ పి. జగన్నాథాచారి విజ్ఞప్తి చేస్తున్నారు.

విజయవాడ మున్సిపల్ పరిధిలో జరిగిన అగ్నిప్రమాదాలకు కారణాలు, జరిగిన పరిస్థితులు, అలుపంటివి తిరిగి జరగకుండా తీసుకోవలసిన చర్యలు, యింకా అవసరమైన యితర చర్యల విషయం సాక్ష్యం సేకరించబడుతుందని ఆయన తెలియజేశారు.

ఈవిధంగా ఆయన స్థానిక అధికారులకు, పత్రికలకు, న్యాయవాదుల సంఘానికి, ఎం. ఎల్. ఏ. లకు, జిల్లాపరిషత్ అధ్యక్షులకు, పురపాలకసంఘ అధ్యక్షులకు, ట్రేడ్ క్లబ్ అధ్యక్షులకు, చేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులకు, కళాశాలలకు, పాఠశాలలకు వోటీసు ద్వారా తెలియచేస్తున్నారు.

—:o:—

లారీ ప్రమాదంలో కానిస్టేబు మరణం

హైదరాబాద్ సమీపంలో దుస్సంఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 14: నిన్న సాయంత్రం ఇక్కడనుంచి ఉప్పల్ వెడుతున్న లారీని, ఎదురుగా వస్తున్న మరో లారీ ఢీకొనగా ఒక పోలీస్ కానిస్టేబుల్ మరణించాడు. ఉప్పల్ వెడుతున్న లారీ ఫ్రంట్‌బోర్డుపై నుంచొని ఈ కానిస్టేబుల్ ప్రయాణంచేస్తూ దారుణ మరణానికి గురిఅయ్యాడు. అతని మొండెము లారీకి వ్రేలాడుతున్నది.

కర్నూలు జిల్లాలో రైతులపై పెనాల్టీలు

పరిషత్తు సమావేశంలో మద్దూరుసుబ్బారెడ్డి విమర్శ

(స్వకీయ విలేఖరి) కర్నూలు, జూన్ 14

కర్నూలు జిల్లాలో కె. సి. కాల్వకింద, తుంగభద్ర దిగువ కాల్వ కింద గల రైతులపై పెనాల్టీలు విధించినందుకు జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.) నిశితంగా విమర్శించారు.

నిన్న పాదయాత్రం ఇక్కడ జరిగిన జిల్లా పరిషత్తు అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సుబ్బారెడ్డి జిల్లాలో రెండు ఆయకట్టుక్రింద అక్రమంగా పాగా జరిపినందుకు, గ్రామాధికారుల నివేదికల ఆధారంగా రు. 6 లక్షలకుపైబడి పెనాల్టీలు విధించడం జరిగిందని తెలియజేశారు.

జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఎస్. రామకృష్ణారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఎరువుల సంపిణీ, ఎక్కువ రాలు బడివిచ్చే వరిరకాలు, కృత్రిమ చోళ్లు మొదలైన అంశాలను చర్చించడానికి ఈ సమావేశం జరిగింది. జిల్లాలోని జిల్లా వ్యవసాయాధికారులు ముగ్గురూ ఎరువులపై నివేదిక సమర్పిస్తూ, నీళ్లు గత ఏడాదికంటే బాగా వున్నాయని పేర్కొన్నారు. కృత్రిమచోళ్లు విత్తనాలు లభ్యం కాలేదని, ఆగస్టులోగాని, సెప్టెంబర్‌లోగాని అవి వచ్చిన వెంటనే పంపిణీ జరుగుతుందని అధికారులు వివరించారు. వరి విత్తనాలను ఇదివరకే ఆ యా పంచాయతీ సమితులకు అందజేశారు.

కె. సి. కాల్వ, తుంగభద్ర దిగువ కాల్వల క్రింద 35 వేల ఎకరాలకుపైగా ఆయకట్టుకు అందుబాటులో లేదని శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. కాల్వక్రింద ఆయకట్టును చేరువగా వుండి, ఆయకట్టు స్థిరీకరణ కాని భూములను రైతులు సాగుచేసినట్లయితే జిల్లా రెవిన్యూ అధికారులు, ఈ రైతులపై విపరీతమైన పెనాల్టీలు విధిస్తున్నారని ఆయన విమర్శించారు. జిల్లాలో కె. సి. కాల్వ, తుంగభద్ర దిగువకాల్వక్రిందగల ఆయకట్టును — కొత్తగా స్థిరీకరించాలని కోరుతూ, జిల్లా పరిషత్తు తీర్మానించాలని శ్రీ సుబ్బారెడ్డి మనవిచేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సీలం రామచంద్రయ్య (ఎం. ఎల్. సి.) ప్రసంగిస్తూ, శ్రీ సుబ్బారెడ్డి ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఈ అంశంపై విపరంగా చర్చ జరగడం అవసరమని ఆయన అన్నారు.

ఆయకట్టుల స్థిరీకరణ గురించి పరిషత్తులో తీర్మానం ప్రతిపాదించవలసిన అవసరం లేదని ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి సూచించారు. కొత్తగా ఆయకట్టు నిర్ణయం గురించి ప్రభుత్వాన్ని అప్పీలుచేయడానికి ఆయకట్టు ప్రాంతం శాసనసభ్యులు, సమితుల అధ్యక్షులతో ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్లదగునని ఆయన సూచించారు.

లోగడ ఆదోనిలో తుంగభద్ర రైతుల సభ రాష్ట్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సమక్షంలో జరిగినప్పుడు ఆయకట్టులో కొత్తగా స్థిరీకరించాలనే అంశం లేవనెత్తబడినది. ప్రతిపాదన గల రైతుల భూములను చేర్చేందుకే ఈ ప్రతిపాదన ఉద్దేశించబడినదని శ్రీ సీలం రామచంద్రయ్య ప్రతిఘటించారు. కొత్తగా ఆయకట్టు స్థిరీకరించడానికి ప్రభుత్వం నిర్ణయించేటట్లయితే తుంగభద్రదిగువకాల్వక్రింద గల కర్నూలుతాలూకా భూములను ఆయకట్టునుంచి మినహాయించాలని శ్రీ రామచంద్రయ్య పట్టుపట్టారు.

శ్రీ రామచంద్రయ్య అభిప్రాయాలతో మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఏకీభవించారు.

కర్నూలుజిల్లాకు అవసరమైన 6 వేల టన్నుల ఎరువులలో 3 వేల టన్నులుమాత్రమే వచ్చాయని శ్రీ బి. పి. శేషారెడ్డి సభలో తెలియజేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు జిల్లాకు ఎక్కువగా కేటాయింపజేయడానికి పరిషత్తు కృషిచేయాలని సూచించారు.

శ్రీ సీలం రామచంద్రయ్య మాట్లాడుతూ విత్తనాలు ఎరువుల పంపిణీల విషయంలో అవాస్తవాలవల్ల కొన్నిచోట్ల హర్యాలపురం, పత్తికొండ, ఆలూరు తాలూకాలు నిర్లక్ష్యం చేయబడుతున్నవన్నారు. పత్తికొండతాలూకాలో రైతులు పేరుకుగా విత్తనాలు లభించక యిబ్బందిపడుతున్నారని ఆయన తెల్పారు. పేదరైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

హర్యాలో కాల్పులు

బౌద్ధబాలికకు గాయాలు

హర్యా, దక్షిణవియత్నాం, జూన్ 13: హర్యానగరాన్ని అదుపులోకి తీసుకునే కొత్త యత్నంలో భాగంగా దక్షిణవియత్నాం ప్రభుత్వం యిచ్చటకు అదనపు పోలీసు బలగాన్ని తరలించింది. లాల్గూరులను అణచివేయడంలో వీరు ప్రత్యేక నిపుణులు. ఒకచోట సైనికులను బవుద్ధులు అడ్డగించగా కాల్పులు జరిగినవి. 14 సంవత్సరాల బవుద్ధ బాలిక కాళ్ళకు గాయాలు తగిలినవి.

నగరంలో ఇతరచోట్ల, రోడ్ల మీద బవుద్ధప్రార్థనమంటపాలను పోలీసులు తొలగించ యత్నించగా బవుద్ధులు శాంతియుతంగా ప్రతిఘటించారు.

—:o:—

వసిషపై వంతెన నిర్మాణానికి కృషి

శ్రీ రామలింగరాజు అధ్యక్షుడుగా సంఘం ఏర్పాటు

పిఠాపురం, జూన్ 14: తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి శాసనమండలికి మూడవ పర్యాయము పోటీ లేకుండా ఎన్నుకోబడిన శ్రీ రుద్రరాజా రామలింగరాజు గౌరవార్థం ఇటీవల స్థానిక పురపాలక అధ్యక్షుడు శ్రీ కురిచేటి రామకృష్ణమూర్తి రైస్ మిల్లర్సు భవనంలో సన్మానసభ జరిపారు.

శాసనసభ్యుడు శ్రీ వరకాల శేషావతారం సభకు అధ్యక్షత వహించారు. ఉభయ గోదావరి జిల్లాలకు శ్రీ రాజా లోగడ చేసిన సేవలను ప్రస్తావిస్తూ ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు విక్కట్టి అవసరమైన వసిష్టానదిపై వంతెన నిర్మాణముకు కృషి చేయవలసిందిగా శ్రీయుతులు కామన సత్యనారాయణ, ఈమని శీతయ్యగారలు కోరారు.

శ్రీ పి. దీక్షిత భాగవతారు ప్రశంసా పద్యాలు సమర్పించారు.

వంతెన నిర్మాణానికి ప్రభుత్వములో పెద్దస్థాయిలో పలుకుబడి కలిగి ఉండాలని అందుకు ఉభయ గోదావరి జిల్లాల శాసన సభ్యులు, పార్టీ వాయకులు ఏకగ్రీవంగా కృషి చేయవలసి ఉన్నదని శ్రీ శేషావతారం అన్నారు.

శ్రీ రామలింగరాజు ఉదారతిని సమాధాన మిచ్చారు. శ్రీ రామకృష్ణమూర్తి, శ్రీ రాజు గౌరవార్థం అల్పాహారవిందు చేశారు.

వంతెన నిర్మాణ కార్యకలాపాల సంబంధానికి శ్రీ రుద్రరాజా రామలింగరాజు అధ్యక్షుడు, శ్రీ వరకాల శేషావతారం కార్యదర్శి, శ్రీ కె. వాసుదేవరావు సహాయ కార్యదర్శిగను ఎన్నుకోబడ్డారు. (స్వ. వి.)

—:o:—

మార్కాపురం ప్రాంతంలో ఆహార పరిస్థితి

డివిజనల్ సలహా సంఘం సమావేశంలో సమీక్ష

మార్కాపురం, జూన్ 14: మార్కాపురం డివిజన్ అవార్డు పరిధి సమావేశము స్థానిక డిప్యూటీ కలెక్టరు శ్రీ వి. రామచంద్రన్ అధ్యక్షతను లుటీపల జరిగింది. శ్రీ వి. సూర్యనారాయణ మూర్తి (జిల్లా పన్నులు అధికారి) ఒంగోలు ఎస్. మహబూబ్‌వలి పాషా (సివిల్ సప్లయిస్ ఆఫీసర్‌దారు) డివిజనులోని తహసీలుదార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, శ్రీ కందుల పోలిరెడ్డి (ఎం.ఎల్.ఏ), శ్రీ పూల సుబ్బయ్య (ఎం.ఎల్.ఏ.) బంటి రామిరెడ్డి (సమితి అధ్యక్షులు) తాలూకాకాంగ్రెసుకార్యదర్శి శ్రీ పోలిశెట్టి రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. డివిజన్‌లోని అన్ని తాలూకాలలోను, పట్టణాలలోను సరఫరాధాన్యాల సరఫరా పరిస్థితి, చక్కెర, గోధుమలు సరఫరా గురించి క్షుణ్ణంగా చర్చించారు. ఆహారధాన్యాల సరఫరా అన్నిటి పెంచ్చుకుని పెట్టుబడిని పెట్టడంలో కీలకమైన పాత్ర వహించిన పంపిణీ చక్కెర కార్డుపై అమ్మకాలు జరగాలని శ్రీ రామచంద్రయ్య పట్టుపట్టారు.

శ్రీ రామచంద్రయ్య అభిప్రాయాలతో మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఏకీభవించారు.

కర్నూలుజిల్లాకు అవసరమైన 6 వేల టన్నుల ఎరువులలో 3 వేల టన్నులుమాత్రమే వచ్చాయని శ్రీ బి. పి. శేషారెడ్డి సభలో తెలియజేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు జిల్లాకు ఎక్కువగా కేటాయింపజేయడానికి పరిషత్తు కృషిచేయాలని సూచించారు.

శ్రీ సీలం రామచంద్రయ్య మాట్లాడుతూ విత్తనాలు ఎరువుల పంపిణీల విషయంలో అవాస్తవాలవల్ల కొన్నిచోట్ల హర్యాలపురం, పత్తికొండ, ఆలూరు తాలూకాలు నిర్లక్ష్యం చేయబడుతున్నవన్నారు. పత్తికొండతాలూకాలో రైతులు పేరుకుగా విత్తనాలు లభించక యిబ్బందిపడుతున్నారని ఆయన తెల్పారు. పేదరైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.


చిత్రములు గల మా కేటలాగుకు వ్రాయండి
CHALLENGE ENGINEERING WORKS
P.O. BOX 2394, CALCUTTA-1.

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది
లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.
లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

ఎందువల్ల బర్కిలీ సిగరెట్లు బహు మంచివి?
మీ బర్కిలీ అత్యాధునికమైన ఆటోమేటిక్ యంత్రాలచే తయారుచేయబడింది. పరిపక్వమైన నాణ్యతను కాలికే క్వాలిటీ కంట్రోల్ పద్ధతులద్వారా ప్రతి దశలోనూ పరీక్ష జరుగుతుంది. అదే బర్కిలీ సిగరెట్టుయొక్క మంచి రుచికీ ధారాళమైన పొగకూ కారణం.
కమ్మని రుచి ధారాళమైన పొగ
ప్రతి బర్కిలీ సిగరెట్టు పెట్టెలోనూ సక్రమ్రత్రం పూర్తు, ఇవి ప్రత్యేకమైన డబ్బు. డి & పెన్. ఒ. విల్స్ వ్యాపార కలిగి ఉన్నవడినకి గ్యారంటీ.

చైనాపార్టీ అధికారం పిడివాదుల హస్తగతం

కైరో, జూన్ 13: ఇటీవల చైనా కమ్యూనిస్టు పార్టీ పెత్తనంలో వచ్చిన మార్పులు విదుర్యాం సమస్యపై మరిన సంప్రదింపులు జరిగే అవసరం, ప్రపంచ విరాయుధీకరణ మహాసభలో చైనా పాల్గొనే సావకాశాన్ని తగ్గిస్తున్నాయని ఇక్కడ అధికార వర్గాల వారు అంటున్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

ఈ మార్పులు మధ్య మార్గంలో జరిగే బృందాన్ని తుడిచిపెట్టి అధికారాన్ని, పలుకుబడిని, కఠినమార్గాన్ని అవలంబించే ఎవాన్ బృందం హస్తాలలో ఉంచింది. ఈ బృందం వారు వియత్నాం యుద్ధాన్ని అంతం కావించటానికి సంప్రదింపులు జరగాలనే ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నవారు. చైనా తన స్వంత లబ్ధప్రస్థ నంపదను నిర్దిష్టం చేసుకునేంత వరకు నిరాయుధీకరణ సభలో పాల్గొనటం కూడా కీడికి ఉపయోగం లేదు.

చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై క్రిందటి నెల కైరోకు రావలసిందేనని రాలేదు. ఆయన పర్యటన వాయిదా పడటానికి "పెకింగ్‌రో" వచ్చిన మార్పులే కారణం అని అభిజ్ఞవర్గాల వారు అంటున్నారు. ఆయన మళ్ళా ఎప్పుడు కైరోకు వస్తారో ఇంకా తేది నిర్ణయం కాలేదు.

నిరాయుధీకరణ సభలో చైనా పాల్గొనే సమస్యను గూర్చి శ్రీ చౌతో చర్చించాలని శ్రీ వానన్ ఆశిస్తున్నారు.

రాష్ట్రపతి పదవి

మళ్లీ డా॥ రాధాకృష్ణన్ పుండే సూచన

మాంచెస్టర్, జూన్ 13: రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పదవీ కాలం ముగిసిన తర్వాత మరి ఐదు సంవత్సరాలపాటు కూడా రాష్ట్రపతిగా ఉండడానికి ఇష్టపడుతున్నట్లు తెలుస్తున్నది.

మామూలుగా అయితే డాక్టర్ రాధాకృష్ణన్ పదవీ పర్యవసానాల్లో 1967 మిధిలో రాష్ట్రపతి పదవినుంచి విరమించాలి. ఆయన ఆరోగ్యం బాగుండి గనుక, పదవిలో ఉండడానికి ఇష్టపడుతున్నారు గనుక వచ్చే జనవరిపాటు రాష్ట్రపతిగా ఎన్నుకోబడుతున్నట్లు ప్రస్తుత సూచనలవల్ల తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై నిర్ణయం తీసుకోవలసివుంది. కాని, అనేక కారణాలనుబట్టి కేంద్ర ప్రభుత్వంకూడా ప్రపంచ మంతా గౌరవించే తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు పదవి అయిదు సంవత్సరాలపాటు రాష్ట్రపతిగా ఉండడానికి అంగీకరించవచ్చునని భావిస్తున్నారు.

రిటైరైన రైల్వే అధికారి శ్రీ విల్వనాథన్‌కు వీడ్కోలు

విజయవాడ, జూన్ 14: రిటైరు అవుతున్న దక్షిణ రైల్వే విజయవాడ డివిజన్ పర్సనల్ అధికారి శ్రీ కె. వి. విల్వనాథన్‌కు నిన్న సాయంకాలం యిక్కడ రైల్వే యిన్ స్టిట్యూటులో గొప్ప వీడ్కోలు యివ్వబడింది.

దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘం ఏర్పాటుచేసిన యీ వీడ్కోలు సభలో డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పి. ఆర్. ఛోప్రా, డివిజనల్ ఇంజనీయర్ శ్రీ పార్థసారథి, సంఘ వయోవృద్ధ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ విల్వనాథన్ సేవలను ప్రసంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ విల్వనాథన్ తమకు చేసిన గౌరవానికి కృతజ్ఞత ప్రకటించిన తరువాత జరోయకార్యదర్శి శ్రీ సి. పాల్. వి. చలపతిరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయ సంఘం

రాజోలు, జూన్ 14: తూర్పుగోదావరి జిల్లా లైబ్రరీ అథారిటీకి రాజోలు తాలూకా ప్రతినిధిగా జిరోదు సర్పంచ్ శ్రీ మన్ను పాలాయణరావు ఏకగ్రీవముగా యెన్నికైనారు. ఈ తాలూకా ప్రతినిధిగా వీరు యెన్నబడిన మొదటి ఇది మూడవసారి. (స్వ. వి.)

నాగ సమస్యపై ఉన్నత స్థాయి చర్చలు: ఫిజో సూచన

లండన్, జూన్ 13: భారతప్రభుత్వానికీ, "నాగా హిల్స్‌లో ప్రభుత్వానికీ" మధ్య అర్థవంతమైన సమావేశం జరగాలని ప్రపంచంలో ఉన్న నాగా విప్లవకారి వాయువును శ్రీ ఫిజో అన్నారు.

జూలై 14 అర్ధరాత్రితో ప్రస్తుత కాల్పుల విరమణ అధికార రీత్యా అంతం కానున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని అయన ఒకగోష్ఠిలో పై మాటన చేశారు.

త్రివర్ణపైన పోరాటం అనుదినమూ సాగినట్లనే అంటోనుము అయన వ్యక్తం చేశారు.

'మా వాదం వినిపించేందుకై పంప్రతింధులకు మేము ఎల్లప్పుడూ మనఃపూర్వకంగా సిద్ధం' అని ఆయన అన్నారు.

రాజీ సాధ్యమా అన్న ప్రశ్నకు మాటిగా సమాధానం చెప్పకుండా శ్రీ ఫిజో పంప్రతింధులలో ఎవ్వరూలను సంబంధించి ప్రస్తుతం భాష సంబంధమైన ఇబ్బందులు ఉంటున్నాయని, ఇవి లేకుండా శాంతి చర్చలు జరగగలవని అయన అభిప్రాయపడ్డారు.

'మన వద్దనుంచి ప్రారంభించి ఆలోచిస్తే, నాగా ఉద్యమం ఇప్పటికీ ఉంటూనే ఉంటుంది. కాని దానిని భారత భాషలోకి, నాగా భాషలోకి అనువదించబడితే, ఆంగ్లం మాతృభాషగా గలవారు దానిని అర్థం చేసుకున్నట్టు అర్థం చెప్పకోవటానికి వీలు లేదు' అని ఆయన అన్నారు. ఈ ప్రకటనను వివరించవలసిందని కోరగా, ఉభయులూ 'అవు' లను పదజాలలోనే మాట్లాడుకుంటే ఒక దరి కుదిరించవచ్చు. పెవర్నిటీ (సార్వజనీన ప్రాధికారం) అనే ఇంగ్లీషు మాటకు భారత భాషలో పదం ఉందా. అలాగే ఆటానమీ (రాష్ట్రీయ స్వాతంత్ర్యం) అనే పదానికి పరిణామ్యన పదం ఉందా. అవి ఇంగ్లీషుమాటలు అవి ఆయన అన్నారు.

చర్చల విషయం స్వయంగా భారత్‌కు వెళ్ళగలరా అని ప్రశ్నించగా నేను వెళ్ళక తప్పని పరిస్థితి ఏర్పడితే తప్పక వెళ్తాను. కాని వారాలు నేను భారత్‌కు వెళ్లరాదంటున్నారు' అని శ్రీ ఫిజో అన్నారు.

నూరించారు.

శ్రీ ఎస్. ఎస్. కబ్రోల్కర్ మాట్లాడుతూ, ధరల పెరుగుదలను నిరోధించేందుకు ప్రభుత్వం సర్వపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ ఆర్. ఎస్. పాండే ప్రసంగిస్తూ ధరల పెరుగుదల వల్ల రు 100—150 ఆదాయంకల వ్యక్తులు విపరీతంగా దెబ్బతిన్నారని చెప్పారు.



గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. జ్యేష్ఠ బ: ద్వాదశి 1966 సం. జూన్ 15 బుధవారం బుధ. ద్వాదశి : తె. 4.40, అశ్విని : ఉ. 6.49, వర్జ్యం : సా. 4.48 మొదలు 6.28 వరకు.

1966 సం. జూన్ 16 గురువారం గురు. త్రయోదశి : తె. 4.18, భరణి : ఉ. 7.46, వర్జ్యం: సా. 7.53 మొదలు 9.30 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
కరకర యప్రియము తమ మనంబునకును దా
మొరులకు ఏవి సేయుదురవి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్. (మహాభారతము)

శ్రీ పరాభవనామ సం జ్యేష్ఠ బ॥ ద్వాదశి బుధవారం

అధికారంకోసం పోరాటం

—:o:—

చైనాలో అధికారం కోసం పోరాటం ప్రారంభమైంది ఇది వరకు లేదనికాదు. కాని ఇప్పుడు శ్రీ మావో ఆరోగ్యం బాగా దెబ్బతిన్నట్లు వార్తలు వస్తున్న దగ్గరనుంచీ అధికారం కోసం పోరాటాన్ని గురించి కూడా ఎక్కువగా వార్తలు వస్తున్నాయి ఈ పోరాటంలో పూర్వం చైనా కమ్యూనిస్టు నాయక వర్గంలో అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పబడుతున్న వారు పదవుల నుంచి తొలగించబడుతున్నారు. ఇటువంటి వారిలో పెకింగ్ మేయరు ఒకరు.

చైనా వ్యవహారాలను గురించి ఇప్పుడు లభిస్తున్న వర్తమానాన్ని బట్టి పరిస్థితి అంతా శ్రీ లింపియావోకు అనుకూలంగా ఉన్నట్లు తోస్తుంది ఇటీవల ఈయన చాలా ప్రసిద్ధిలోనికి వచ్చారు. ఈయన పేర ఒక సిద్ధాంతంకూడా ప్రచారంలోనికి వచ్చింది అది గ్రామాలు, పట్టణాలు సిద్ధాంతం. అంతర్జాతీయంగా చైనా పద్ధతి కమ్యూనిస్టు అనుసరించవలసిన ఎత్తుగడలు, ఉపాయాలు అన్నీ ఈ సిద్ధాంత పత్రంలో వివరించబడినాయి. చైనా పద్ధతి కమ్యూనిజం విస్తరణకు పెకింగ్ అనుసరించగల మార్గాలుకూడా ఈ పత్రంలో ఉన్నాయి అంతా రంగీకంగా చైనాలో అప్పటికి ఆయన ప్రస్తుతి ఎట్లా ఉన్నా ఈ సిద్ధాంత పత్రంద్వారా, ఒక్క చైనాలోనే గాక చైనా పద్ధతి అంతర్జాతీయ కమ్యూనిజంలోగూడా ఈయనకు నాయకత్వ లక్షణం అబ్బినట్లు భావించవలసి వస్తున్నది

ఇది తేలినదే గాని ఇప్పుడు చైనాలో అధికారంకోసం జరుగుతున్న పోరాటం యొక్క లక్షణం అవగతంకాదు ఇప్పుడు చైనా సైన్యం శ్రీ లింపియావో అదుపు ఆజ్ఞలలో ఉన్నట్లు కనిపిస్తున్నది ఈ సైన్యానికి చెందిన తన మనుష్యులను కొందరిని ఆయన ప్రభుత్వాధికార పదవులలో ప్రవేశపెట్టారు. అంటే చైనాలో సైన్యాధికార వర్గము. రాజకీయ అధికార వర్గముల మధ్య ఇప్పుడు అధికారంకోసం ఈ పోరాటం సాగుతున్నదని అర్థం చేసుకోవలసి వస్తున్నది.

శ్రీ మావో నాయకత్వంలో ఈ భేదం లేదు ఎందుచేతనంటే పార్టీ, ప్రభుత్వము, సైన్యము అంతా ఆయనయే అయి వ్యవహరించారు అందువల్ల ఆయన రంగంనుంచి తివ్వుకొనే ఎరిస్థితి సన్నిహిత మవుతూ ఉన్నకొద్దీ ఏ వర్గానికి ఆ వర్గం తన ప్రాబల్యాన్ని ప్రదర్శించి, నాయకిత్వాన్ని చేజిక్కించుకోవలసి కోరుతున్నది. ఇది ఇప్పుడు చైనాలో జరుగుతున్న పోరాటంయొక్క లక్ష్యం

